శ్రీ శంకర భగవత్పాదకృత

సౌందర్యలహరి

అనువాదకుండు:

సోమంచి వాసుదేవరావు

మొదటికూర్పు 1,000 ప్రతులు

T
391·26
V34

— TITLE PRINTED AT —

RANGA & CO., PRINTERS, COCANADA.

All Rights Reserved.

శ్రీకృష్ణ పరబ్రహ్మణేనమః

సౌందర్యలహరి.

సోమంచి వాసుదేవరాయ కవికృతము.

శ్రీ కోరంగి ఆయుర్వేదీయ ముద్రాక్షరశాల,
జగన్నాథపురం, కాకినాడ.
1936

సర్వస్వామ్యసంకలితము] [వెల రు 0—8—0
4

శ్రీకృష్ణ పరబ్రహ్మణేనమః

పీఠిక.

క. శ్రీవాణీ గిరిజారా
మావల్లభులను మునీంద్ర ♦ మానస సరసీ
సేవా ప్రియహంసములన్
భావించెద మామకీన ♦ మానస సీమన్

క. హరిహర భేదంబెఱుఁగక
యురుపురను నిరంతముప ♦ మీడిత భక్తిన్
గరము భజియించు భక్తుల
కురు భక్తి నమశ్శతంబు ♦ లొనరింతు మదిన్ 2

క. గీతలకు సూత్రములకున్
జేతోముద మొదవ వ్యాఖ్య ♦ నేసి యుపనిష
జ్జాతార్థము లెఱిఁగించిన
యాతతమతిఁ గొలుతు శంక ♦ రాచార్యు మదిన్ 3

తే.గీ. శంకరస్వామి కృతఘన ♦ స్తవములందు
నెందుఁ బొగడొందు నలశివా ♦ నందలహరి
మఱియు సౌందర్యలహరినా ♦ వఱలుకృతులు
మిగుల నెన్నంగఁ దగుబత్తి ♦ జగమునందు 4

క. ఈ రెండుకృతులను దెనుఁగు
వారలకు సుభోధకముగ ♦ భక్తి మెఱయఁగా
సారతర సాహితీరస
సౌరభ్యము వెలయఁజేయఁ ♦ జను నాంధ్రోక్తిన్ 5

తే.గీ. అలశివానందలహరిని • దెలుఁగు సేసి
ప్రమద మెసఁగంగఁ గోదండ • రామునకుమ
దీయ జనకునకర్పించి • తిని దదీయ
భూరి యశమిలనిలుపంగఁ • గోరియేను 6

కం. ఈ సౌందర్యలహరిశ్రీ
భాసురవక్షస్థలుఁడుఁ • బరమకృపాశో
భాసము పేతునకు నిధి
ధ్యాసనతత్పరవిధేయ • తాధృతమతికిన్ 7

కం. రాధాయశోషాపీనప
యోధరపర్వతచరత్వ • యోధరమునకున్
వేధోబిడౌ జసురముని
నాథారాధి తపదాబ్జు • నకు సాబ్జునకున్ 8

ఉ. నీలపయోద మూర్తికిన • నిందింత నిర్మలహారికీర్తికిన్
బాలితలోకపాళికివి • భాకరవచ్ఛి ఖిపించభమాళికిన్
శ్రీలలనామనోంబుజవ • రిష్ఠము దాళికిఁ గృష్ణనామగో
పాలకమాళికీకృతిని • భక్తిసమర్పణమున్ బొనర్చెదన్ 9

శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః.

ఉపోద్ఘాతము.

భగవత్పాదులగు శ్రీమచ్ఛంకరాచార్యులవారపరశంకరావతారులై వర్ణాశ్రమధర్మ పరిపాలన ధురీణులై వేద వేదాంత శాస్త్ర పారంగతులై దుర్మతఖండన దక్షులై యద్వైతమతస్థాపకులై లోకోపకారములగు ననేక మహాగ్రంథములు రచియించి జగద్విఖ్యాతయశోధనులైరను విషయమెల్లరకు విదితమే. అమ్మహనీయుని గుణగణముఁ జెప్పఁజూచుట కించుకాగడనుబట్టి భానుబింబుఁజూపుటయెయగు. ఆజగద్గురు రచితములగు సద్గ్రంథములలో సూత్రభాష్య గీతాభాష్యములును స్తవరాజములలో శివానందలహరి సౌందర్యలహరులును ముఖ్యములు. వానిలో స్తుతిరత్నములగు శివానందలహరిసౌందర్యలహరులు భక్తరసప్రధానములై భక్తచింతామణులై యనల్పకల్పనా శిల్పంబులై యమ్మహామహుని సర్వతోముఖగీర్వాణ భాషాపాండిత్యమును నిరర్గళకవితా ప్రభావమును వేనోళుల వెల్లడించుచున్నవి.

ఆస్తవరాజములు సంస్కృత మెఱుఁగని తెలుఁగులకు సుబోధకములుగాఁ జేసి వానిని బ్రహ్మశ్రీ సోమంచి వాసుదేవరావు కవిగారు పండిత పామరజనానందానుసంధాయకంబుగ నాంధ్రీకరించి యకొఱఁతదీర్చి యాంధ్రలోకమునకు మహోపకారముఁ గావించిరి. ఈసుకవిగ్రామణికిఁగల కవితాచాతుర్యము నివి జగంబున వెల్లడించుచున్నవి. యింటర్మీడియటు విద్యార్థులకు బఠనీయగ్రంథమైన యీకృతి సమీరా సందేశమువలనను, భారతి మొదలగు పత్రికలలోఁ బ్రకటింపఁబడిన వీరి వ్యాసములవలనను నీసుకవిచంద్రుఁ డాంధ్రలోకమునకుఁ

కృతపరిచయుఁడై యున్నవాఁడు. వీరియాంధ్రీకరణము మాతృకకన్యూ నాతిరేకముగఁ బూర్వకవుల పోకడలతో విలసిల్లుచున్నయది. ఈతని కవితాతత్త్వము, మృదుమధురమై ద్రాక్షాపాకమై రసోజ్జ్వల మైనాతికఠినమై హృదయంగమమై నిరాఘాటమగు ధారాశుద్ధిగలిగి యలరారుచున్నయది. ఆంధ్రీకరణమున నీతనికిఁగలబుద్ధి కుశలత గమనించి పాఠకలోకమింక నిట్టి గ్రంథములు రచియింప వీరినిఁ బ్రోత్సహింతురుగాక. భక్తవశంవదుఁడగు నీసుకవినాయురారోగ్యై శ్వర్యములొసంగి యప్పరమేశ్వరుఁడు రక్షించుగాతమని ప్రార్థించుచు సంతటితో విరమించుచున్నాఁడను.

శ్రీకాకుళము,
13-9-1936.

ఇట్లు విన్నవించు సుధీన విధేయుఁడు,
గరిమెళ్ల వేంకటరామమూర్తి,
ఆంధ్రోపాధ్యాయుఁడు,
మ్యునిసిపల్ హైస్కూలు.

సౌందర్యలహరి

క. శ్రీకర! భక్తమనఃప
ద్మాకర శోభాకలితవి ♦ భాకర! ఘనద
ర్వీకర ఫణాసహస్రమ
ణీకరణ రుచిప్రభాసి ♦ నీరదగాత్రా!

గీ. అవధరింపుము దేవ! చి ♦ త్తాబ్జమందు
శ్రీమహాదేవ మహిళావి ♦ శిష్టమహిమఁ
దెలుపు సౌందర్యలహరినా ♦ నలరుసుకృతి
సుకృతులకునప వర్గసా ♦ ధకముదీని. 2

చ. భగవతి! శక్తియుక్తుఁడయి ♦ భావభవారి శివుండె సంగినన్
జగములుగల్గఁ జేయుటకుఁ ♦ జాలునశక్తుఁడుకాని యప్పుడా
నుగదలలేఁడనన్ హరిమ ♦ నోభవజిద్విధిముఖ్యసేవలిం
పుగఁగొను నిన్ను నయ్యకృత ♦ పుణ్యుఁడు వాకొనమ్రొక్కనర్హుఁడే 3

మ. కడఁకన్ ద్వత్పదపద్మసంభవపరా ♦ గగ్రాహియై యావిధా
తృఁడులోకప్రకరంబుఁ జేయు! హరియా ♦ త్మీయోత్తమాంగాళినె
ప్పుడుఁ దత్సంచయంబు మోచు! మఱి శం ♦ భుండాపరాగంబుఁదా
నొడలంబూసికొనున్ గుణోత్కరనిధీ! ♦ యుద్యత్కృపాసేవధీ!

మ. జననీ! త్వత్పదపాంసువజ్జులకున ♦ జ్ఞానాంధసూర్యోదయం
బును, మూర్ఖాళికిఁజిద్గుళుచ్ఛ మధుపా ♦ మోదాచ్ఛధారాఝరం
బును, దారిద్ర్యరుజానిపీడితులకున్ ♦ బొల్పారు చింతామణిన్
ఘనసంసార సముద్రమగ్నుల కొగిన్ ♦ వారాహదంష్ట్రాగ్రమా

శా. నీకంఠెన్ బరమాసురావళి కరా ♦ నీకంబులన్ ముద్రిలన్
వీఁకన్ బూనఁదొడంగె; హస్తములచే ♦ నీవున్ దదీయోరుము
ద్రాఽకల్పంబులఁబూనమిన్ గని మదం ♦ బా! నీపదాబ్జంబులే
లోకత్రాణరతిన్ దనర్చెడుఁగృపా ♦ లోకావనోద్యోగినీ! 6

చ. నతజన కల్పవల్లిక! జ ♦ నార్దనుఁడున్ నినుఁ గొల్చిపూర్వమం
చిత తరుణీస్వరూపమునఁ ♦ జిత్తజవైరిఁగలంచె, మారుఁడు
న్నత భవదీయపూజలనొ ♦ నర్చి రతిప్రమదామణీమనో
గతుఁడయి మానిహృత్కమల ♦ కాండములఁగలఁపంజరించెనున్

చ. ధనువుసుమాళి, నారియళి ♦ తండము, బాణము లైదు, మాధవుం
డునునచివుండు, గంధవహు ♦ డున్ రథమయ్యెను, మన్మథుండొకం
డునిఖిలలోక జాలముఁగ ♦ డున్ గడుఁగెల్చె భవత్కృపావిలో
కన మహిమాస్పదుండగుటఁ ♦ గాదె హిమాచల కన్యకామణీ! 8

చ. మొరయుచునున్న కాంచికడుఁ ♦ బొల్పెసఁగన్ గరికుంభయుగ్మమున్
దొరయుకుచంబులన్ నడుము ♦ దుందుడుకున్ గనికంపమొందఁగా
బరిణత శారదేందునిభ ♦ వక్త్రమెసంగఁ గరంబులున్ ధను
శ్శర వరపాశఖడ్గములు ♦ జానుగఁదాల్చి పురారినారియ
క్కరినిభయాన హైమవతి ♦ కన్నెదుటన్ గనుపట్టుఁగావుతన్ 9

మ. అమృతాంభోనిధిమధ్యమందుఘనక ♦ ల్పారామవాటీతటీ
రమణీయాంచితరత్న దేశమున రా ♦ రాజన్మణీవాటికన్
గమనీయాచ్ఛ త్రికోణమంచయుతచిం ♦ తారత్న గేహంబునం
దుమహాదేవుని యూరుదేశములయం ♦ దున్ సచ్చిదానందవా
ర్ధిమహావీచుల నోలలాడు నినునా ♦ ధీమంతులెంతుర్మదిన్ 10

సీ. అఖిలంబునకు నూఁత • మైన మూలాధార
ముననున్న భూతత్త్వ • మును, నమేయ
మణిమయంబై యొప్పు • మణిపూరముననున్న
యంబుతత్త్వంబును. • డంబెసంగి
తేజోధికముగు స్వా • ధిష్ఠానచక్రంబు
నందున్న శిఖితత్త్వ • మవలగగన
ముననున్న మారుత • మనుతత్త్వమును, శుద్ధ
చక్రంబునందాక • సమనుతత్త్వ

గీ. మునుఁ మఱియునాజ్ఞయను చక్ర • మున వసించు
హృదయతత్త్వంబు, దాఁటినీ • పేసుతోడ
సౌఖ్యములఁదేలెదాసహ • స్రారకమల
విమలపీఠికఁబొలిచెదే • వీ! భవాని! 11

మ. జననీ! త్వత్పదపద్మనిర్యదమృతా • పారోరుధా ళిచే
తనునాడీనికరంబుఁదడ్పి శశిచే • తన్స్వీయచక్రంబునొం
దినిజాకారముఁబూనియున్ గుహరిణిన్ • జెన్నారుదీవత్సుషు
మ్ననునాధారసమాఖ్యచక్రముననా • నందింతునిద్రించుచున్

సీ. నలువురుశివులచే • నలువైశివేతర
పంచశక్తులచేతఁ • బవిధవిల్లి
మూఁడాఱునయియొప్పు • మూలప్రకృతులచే
నష్టదళములచే • నలరిమఱియు
షోడశదళముల • మూఁడువలయముల
మూఁడురేఖలఁగడుఁ • బొల్పుమీఱి
నలువదినాలుగం • చులుగలదయి యంబ!
శ్రీచక్రరూపంబు • చెలువెసంగు

ఆ. వె. నందునీలకంఠు ♦ నాలింగనము సేసి
యలరుచుందు వెప్పు ♦ డంబ నీవు
ప్రణతభక్త కల్ప ♦ వల్లి! నిశాటహృ
త్కంజభల్లి! గిరిసు ♦ తామతల్లి! 13

చ. హిమగిరికన్య! నీసొబగు ♦ నెంతయుఁ గాంచి సురాంగనల్ మనః
ప్రమదము నొంది సత్తపము ♦ లంబడయంగ నశక్యమైన మో
క్షముఁ గనిరన్న నీసొబగు ♦ కంజభవాదిమహాకవీంద్రులో
కమునుడువన్ సమర్థమె! య ♦ ఖండకృపామృతదివ్య సేవధీ! 14

మ. జననీ! తావకసత్కృపాకలితవీ ♦ క్షాపాత్రుఁడై పొల్చునా
జనుఁ డూహింప జరావికారుఁ డయినన్ ♦ సౌందర్యహీనాత్ముఁడై
ననునర్మక్రియలన్ జడుం డయినఁ గాం ♦ తల్ గొప్పులున్ వీడఁగా
స్తనయుగ్మంబులఁ బయ్యెదల్ సడలఁ జం ♦ చన్నీవులున్ జాఱఁగా
మనసారంగఁ గవుంగలింప గమకిం ♦ పన్ జాతురమ్మానవున్ 15

సీ. అవనితోఁ గలియామూ ♦ లాధారమందు నేఁ
బదియాఱు, నుదకత ♦ త్త్వంబుతోడ
నడరు నమ్మణిపూర ♦ మందు నేఁబది రెండు,
నగ్నితత్త్వంబుతో ♦ నలరి మిగులఁ
దేజోధికమగు స్వా ♦ ధిష్ఠానచక్రంబు
నందఱువది రెండు, ♦ నవల ననిల
యుతమగు నయ్యనా ♦ హతము నేఁబది
నాలుగు, నలగగ ♦ నంబుగూడి
యింబౌ విశుద్ధచ ♦ క్రంబున డెబ్బది
రెండును, మఱియును ♦ హృదయతత్త్వ

ఉ. మోమును బిందురూపముగఁ ♦ బోల్చి కుచద్వయి దానిక్రిందుగా
గోముగ నిల్పి దానికిఁ ద్రి ♦ కోణము క్రిందుగ నుంచి యచ్చటన్
నీమరుబీజముల్ దలఁచు ♦ నిత్యము నెవ్వడతండు కామినీ
స్తోమము మోదవారినిధిఁ ♦ దోచునటంచు వచింప నేల యీ
భూమజగత్త్రయీలలన ♦ మోహలతావళిఁ గట్టకుండునే ? 21

శా. దేవీ ! చంద్రమణీశిలారుచిసుధా ♦ ర్ద్రీభూతసర్వాంగక
శ్రీవిభ్రాజితగాఁగ నిన్నె వఁడెపర్ ♦ జింతించు నవ్వాఁడు న
ర్వావళ్యుద్ధురదర్పభిత్తగు విహం ♦ గాధీశుకీర్తిన్ సుధా
భావాలోకనహాత్రిదోగులసుఖిం ♦ సంజేయు నర్హుండగున్ 22

మ. జననీ ! షట్కమలోపరిస్థితసహ ♦ స్రారోరుచక్రంబునం
దినచంద్రాగ్నిమయంబునై మెఱుఁగులాఁ ♦ గెంతే విలాసంబునన్
జనునీ పాదకళన్ వినిర్మలహృద ♦ బ్జాతంబునం జూచు నా
ఘనులానందతరంగడోలికలనూఁ ♦ గంజొత్తు రెల్లప్పుడున్ 23

మ. “జననీ ! సేవకుఁడన్ గృపారుచిరవీ ♦ క్షాసంతతిన్ నిత్యమున్
ననుఁ గావంగదె” యంచు నెవ్వఁడు నినున్ ♦ బ్రార్థించు సద్భక్తి నం
తనపద్మాక్షువిధాతృపాకరిపుమూ ♦ ర్ధన్యన్మౌళినీరాజనం
బునఁ బొల్పారు భవత్పదాబ్జపదవిన్ ♦ బొందింతువమ్మా నరున్ 24

చ. అరుణరుచిస్ఫుటంబయిన ♦ హాత్రినిలోచనమైకుచద్వయీ
భరనతమైసుధాంశుకర ♦ భాసురచూడమునైయెసంగుత్వ
త్స్ఫురదురుదేహమున్ గనఁగఁ ♦ దొల్త ను నీవు శివార్ధదేహమున్
హరణమొనర్చి తృప్తిఁగన ♦ కావలఁ దక్కినయర్ధదేహమున్
హరణమొనర్చి తంమహృద ♦ యంబున నెంచెనఁ జూ మహేశ్వరీ!

చ. జగములఁ గల్గఁజేయుచల ♦ సారసగర్భుఁడు, వానిరక్షణం
బుఁ గడుఁ బొనర్చు శౌరి, లయ ♦ మున్ బొనరించు హరుండు నీశుఁడున్
ద్రిగుణజులైన వారినిజ ♦ దేహమునందు లయంబు సేయునో
భగవతి! నీదు కన్బొమల ♦ భావ మెఱింగి సదాశివాఖ్యుఁడున్
జగదుదయోరుసంస్థితివి ♦ నాశములన్ బొనరించుఁ బెంపునన్ 26

చ. త్రిగుణజదేవతాత్రయికి ♦ దివ్యభవత్పదపూజపూజనాఁ
దగునది యేలనంగనల ♦ తామరసోద్భవవిష్ణుశంకరుల్
మొగిడిన హస్తపద్మములు ♦ మూర్ధమణీకృతిగాఁగ సుందరం
బగు భవదీయపీఠికకు ♦ వందనయుండెద రోమహేశ్వరీ! 27

చ. వనజప్రోద్భవపంకజాక్షసుమసగి ♦ పాలోగ్రకీనాశనా
శనముల్ గల్గుచునున్నదో జనని! యీ ♦ సంసారపాథోధిసం
జనితోదగ్రతరంగసంఘములహం ♦ సంబట్లు దా నీదు చుం
డుము నిత్యంబు సదాశివాఖ్యుఁ డొకఁడా ♦ టోపంబునన్ శాంకరీ!

మ. జపముల్ శిల్పము జల్పముల్ దినుట స్వే ♦ చ్ఛాక్రీడనంబుల్ మఱిన్
దపముల్ మ్రొక్కుటయున్ సుఖించుటయు వి ♦ ద్యల్ బొందుటే రీతిన
న్నిపమల్ బ్రహ్మకు నర్పణంబుల గుటన్ ♦ నీపూజలౌఁ గాతఁద
ల్లి! పరంధామనివాసినీ! లలిత! ప్రా ♦ లేయాద్రికన్యామణీ!

చ. నలినభవేంద్రులాదిగన ♦ నంతదివౌకసులున్ భయంకరం
బులునగు దుర్జరామృతులఁ ♦ బోవఁగఁ ద్రోచు సుధారసంబుఁ ద్రా
విలయముఁ బొందుచుందురఁ ♦ క్ష్వేళము ద్రావియు శంభుఁ డెప్పుడున్
విలయముఁ బొందకుండునది ♦ నీచెవికమ్మల మెమ్మె చేనగున్ 30

శా. నీరేజోద్భవుమౌళియల్లదెభవా ♦ నీ! చూడుపద్మాక్షుకో
టీరంబల్లదెదానిపైఁబడెదుకం ♦ ఠేజంభభిన్మౌళియీ
దారిన్ వేగమడాఁటి సన్మనుచునీ ♦ దారిన్ జెలుల్ సెప్పనీ
వోరామా! యిలుసేరుశంభుకడన ♦ భ్యుత్థానమున్ జేయుదే? 31

మ. జననీ! పాదసరోజయుగ్మసుషమా ♦ సౌభాగ్యవన్మూర్తిగా
సణిమాద్యష్టరమాసమన్వితగనిన్ ♦ స్వాంతంబునం దేజనుం
డనయంబున్ గనువానికిన్ గిరిశుఁ ♦ డైశ్వర్యముల్ నిత్యమున్
దృణమైతోఁచులయాగ్నిహారతిగఁగా ♦ న్పించున్ ఋమిశాంకరీ

మ. రవిచంద్రస్తనయుగ్మవైజనని! రా ♦ రాజన్మహానందభై
రవి! నీవాశివదివ్యరూపముగఁ ♦ శ్రాంతంబుఁగన్పట్టె నా
శివరూపంబును నీదురూపముగనీ ♦ క్షింపంబడున్ గాన హై
మవతీ! మీకుఁబరస్పరత్వమదిసా ♦ మాన్యంబుగాదోఁచెడిన్ 33

శా. దేవీ! షట్కమలంబులం దెసఁగుభూ ♦ దివ్యాదితత్త్వంబులున్
నీవే; నీకితరంబులేదెట! భవా ♦ నీ! నీవునీరూపకం
బీవిశ్వంబునఁజేర్చియొక్కటిగనెం ♦ తేఁజేయఁజిత్సౌఖ్యస
ద్భావాకారములన్ మనోంతరమునన్ ♦ ధ్యానించెదో శాంకరీ! 34

మ. రవిచంద్రాగ్నులచేనగోచరమునై ♦ రమ్యోల్లసచ్చంద్రికా
చ్ఛవిభూయిష్టమునైయొసంగెడిసహ ♦ స్రారంబునన్ భక్తుఁడె
ప్డువసించున్ రవిచంద్రకీలికిరణ ♦ స్ఫూర్తిన్ వెలుంగొందిచి
చ్ఛవిఁబొల్పారుచమేయతత్త్వహరునా ♦ జ్ఞావర్తి సేవించుచున్ 35

ఉ. ఏశివపార్వతీస్ఫురద ♦ హీనసుధాంశుమయూఖసంతతిన్
జేసిచకోరమున్ బలెవ ♦ సించుజగంబుతమోవిహీనమై
యాశివదివ్యతత్త్వమును ♦ నాగగనోద్భవహేతుభూతమున్
భాసురమానసాబ్జమున ♦ భక్తిభజింతువిశుద్ధసంస్థమున్ 36

41394

ఉ. ఏదినిరంతరంబువచి • యించెడిభూరివచఃకలాపమ
ష్టాదశవిద్యలై వెసఁగు • షడ్గుణకల్మషదుగ్ధనీరముల్
భేదిలు దేనిచే, నెదిస • లీలఁజరించుమునీంద్రహృత్తటా
కాదులదానిశ్రీశ్వరస • మాఖ్యఁదనర్చెడుదాని, గొల్చెదన్
నాదుమదిన్ మరాళమిథు • నంబుననాహతచక్రసంస్థమున్ 37

శా. ఏశక్తిస్ఫుటకోపవీక్షణముదా • నీలోకజాలంబులన్
గాసిన్ బెట్టఁదదీయవీక్షణమవే • కారుణ్యసంసిక్తమై
యీసర్వంబును శైత్యభావమునఁదా • నింపొందఁగాఁజేయు నే
నాసర్వాత్మఁదృతీయచక్రసమయా • ఖ్యన్ గొల్తుఁదేజోధికన్ 38

మ. మణిపూరైకశరణ్యఘోరతమమున్ • బాపక్షేమంబౌలస
ద్ఘనశంపావళిఁబొల్చురత్నఘటితా • కల్పేంద్రచాపంబుచే
తనుహృద్యంబయిరుద్రసూర్యతపితో • ద్యల్లోకరక్షార్థవృ
ష్టినిఁబొల్పారిరెమెలఁగుశక్తిఘనమున్ • సేవింతునశ్రాంతమున్ 39

మ. లలితాధారమునందునాపమయతో • లాస్యంబుశృంగారమొ
ప్పలలిన్ జేసెడువానిభైరవునిఁగా • భావింతుఁగాలాగ్నిచే
విలయంబొందెడులోకమున్ గరుణచే • వీక్షించిరక్షించుశ్రీ
శురెలోకాళికిఁదల్లిదండ్రులగుచున్ • శోభిల్లుచుండెవ్వఁడున్ 40

శా, అంబా! ద్వాదశసూర్యహీరఘటితం • బైహైమమౌనీకిరీ
టంబున్ భావనచేసియెవ్వఁడుగడున్ • డంబారవర్ణించుని
త్యంబున్ వాఁడుమణీస్వకల్పితలస • చ్చంద్రావతంసంబునైం
ద్రంబౌచాపముగాభ్రమించుననన • బ్రంబౌనెకాత్యాయనీ!

891.26
V34

మ. బలభిద్రమ్యవనాగపుష్పచయమం ◆ బా, యంచదిందీవరా
వళితుల్యంబయిస్నిగ్ధమై మృదులమై ◆ భాసిల్లునీదివ్యకుం
తలజాలంబుసమాశ్రయించుమివులన్ ◆ దత్సౌరభంబున్గనన్
లలితా! తాదృశకేశపాశముమద ◆ జ్ఞానంబుఁబోఁదోలుతన్ 42

మ. ప్రకటంబై చికురోరు ఘోరతిమిర ◆ ప్రత్యర్థిబందీకృతా
ర్కకరాభస్ఫుటకుంకుమస్ఫురితవ ◆ క్త్రశ్రీఝరీమార్గశం
కకుఁబ్బైచనునీదుపాపటయయో ◆ కాత్యాయనీదేవి! మా
మకశోభావహమార్గమైయెసఁగఁబేర్మి ◆ మమ్జూడుమానిత్యమున్.

ఉ. నైజముచేనరాళతఁద ◆ నచ్చిమధువ్రతనీలకాంతివి
భ్రాజితమైమెలర్చుచికు ◆ రంబులరాజిలుతావకాస్యమం
భోజమునవ్యఁద్వ్యద్రదన ◆ భూరిరుచిస్ఫుటకేసరంబులన్
దేజమునొందినట్టిభవ ◆ దీయముఖాంబురుహంబునందుఁజే
తోజవిరోధివీక్షణమ ◆ ధువ్రతముల్ విహరించుశాంకరీ! 44

చ. నిగనిగలాడుకాంతులవి ◆ నిర్మలమాభవదీయఫాలమో
భగవతి! మీఁదఁబూనుహిమ ◆ భానుని రెండవఖండమంచుఁజి
త్తగతిఁదలంతునేలయన ◆ దచ్ఛశిఖండమునీదుఫాలమున్
దగఁదలక్రిందుగాఁగలిపి ◆ నన్సుధఁబొల్చెడుపూర్ణచంద్రుఁడౌ 45

మ. నయనేందిందిరనీలకాంతితెగయా, ◆ నల్లైననీకన్బొమల్
జయశీలాంబుజబాణదక్షిణకర ◆ స్థంబైనవిల్లౌ, శివ
ప్రియ! తత్కార్ముకమధ్యభాగముస్మర ◆ ప్రేంఖత్త్రపకోష్ఠోరు
ము, ష్టియుతంబై సరవిన్దనర్చుగిరిజా ◆ సీమంతినీ! యంబికా!

శా. అంబా! తావకవామదక్షిణలలా ◆ టాక్షుల్ లసచ్చంద్రసూ
ర్యాంబుప్రోద్భవులౌటరేపవలు సం ◆ ధ్యల్ గల్గునీరీతిఁగా
లంబున్ నీవలనన్ జనించుపది మూలంబౌటఁగాలంబు నీ
కుంబాధాచరణంబుగాదు మహితా ◆ కుంతప్రబోధాకృతీ!!

శా. ఓకంజారిహితాగ్ని నేత్ర! మధురా ♦ యోధ్యావిశాలాసుధా
రాకల్యాణవతీజయాద్యభిదలన్ ♦ రాణించిసార్థంబులై
నీకారుణ్యకటాక్షవీక్షణములున్ ♦ జెన్నారునట్లౌటదే
వీ, కావంగదెతత్తదీక్షణములన్ ♦ వీఁకన్జగజ్జాలమున్ 48

చ. నవరసభవ్యకావ్యరచ ♦ నాస్థబకోరుమరందపానమున్
దవిలిశ్రుతిద్వయిన్ విడక ♦ తావకనేత్రములన్ మిషంబునన్
మివులనెసంగుతేఁటికవ ♦ మిక్కుటమున్ గనితానసూయనొం
దివెలుగఁజొచ్చెనెఱ్ఱగఁద్వ ♦ దీయనిటాలకటాక్షముద్రిజా! 49

శా. శృంగారంబు మహేశునందితరులం ♦ దేవంబు రోషంబు శ్రీ
గంగామానినియందు, విస్మయము శ్రీ ♦ కంఠత్రినేత్రంబునం
దుంగంగాధర భూషణంబులను నెం ♦ తోభీతి, నాయందునా
రంగారుణ్యము పద్మమందుఘన వీ ♦ రంబున్ వయస్యాళియం
దుంగారామగుహాస్యమున్ గలిగినీ ♦ తోరంపుఁజూపొప్పెడున్ 50

మ. అంబా! నామడిఁదోఁచు నీకనులుగ ♦ ర్ణాంతంబులన్ జెంది ప
క్షంబుల్ నాఁజనుఱెప్పవెండ్రుకలవీఁ ♦ కన్ బొందిఫాలాక్షుశాం
తంబున్ జీల్పఁగఁజాలిమన్మథనిశా ♦ తస్ఫారబాణోగ్రవే
గంబున్ గల్గియెనంగెఁజుమ్ము గిరిరా ♦ ట్కన్యాశిరోరత్నమా!

శా. అంబా! కాటుకచేఁదనర్చిభవదీ ♦ యాక్షిత్రయంబెప్పుడున్
డంబైరక్తసితాసితత్రివిధవ ♦ ర్ణశ్రీవిరాజిల్లి బ్ర
హ్మంబందున్లయమాత్రిమూర్తులనుబెం ♦ పారన్ రచింపంగమూ
లంబైపొల్చుగుణత్రయంబనఁగలీ ♦ లన్బొల్చెడున్ శాంభవీ. 52

చ. అరుణసితాసితాంబకము ♦ లంబ! కడున్ వహియించిమమ్మునస
త్కరుణఁబవిత్రమానసులు ♦ గాఁబొనరింపఁగశోణజాహ్నవీ
హరితనయాత్రిసంగమము ♦ నర్థినొనర్చెదునత్కృపాసుధా
స్ఫురితమనోంబుజాత! హిమ ♦ భూధరరాజకుమారికామణీ!

మ. జననీ! నీకనులన్ మొగుడ్పఁదెఱువన్ ♦ సర్వప్రపంచంబునా
శనముం బొందునటంచుఁ బుట్టుననుచున్ ♦ సద్యోగిబృందంబువా
కొను నున్మేషము చేజనించు జగముల్ ♦ కుందొందకుండంగనీ
వనిమేషత్వమునొందియుందుగదె మా ♦ తా! పర్వతేంద్రాత్మజా!

చ. శ్రుతియుగసీమలన్ దవిలి ♦ సొంపగు నీకనుదోయి చేస్వకీ
యతతనిమేషశూన్యత బ ♦ యల్పడునోయని భీతినొంది సం
తతము విసారముల్ జలము ♦ సన్ మునుఁగున్; రమకైరవంబులన్
హితముగనుండు రాతురుల ♦ నీకనులందుఁ బగళ్లనుండెడున్ 50

చ. విరిసిననల్లకల్వలకు ♦ విందులుగాఁ దగిసత్కృపాసుధా
స్ఫురితములైయెసంగుజిగి ♦ చూపులదూరమునందునున్ననన్
గరుణనుజూడుమమ్మ! శశి ♦ కాననసీమలసౌధసీమలన్
సరిగస్వకీయశీతకిర ♦ ణంబులునించునుగాదె శాంకరీ! 56

చ. అగజ! యరాళమైనభవ ♦ దంచితపాళియుగంబుపుష్పబా
ణగురుధనుర్విలాసము వ ♦ నంబున నేరికిఁదోఁపఁజేయదో
భగవతి! దానికడ్డముగఁ ♦ బాఱిసమ్యగపాంగముల్ స్మరా
శుగములపోల్కితో చెడిని ♦ సూర్యశశాంకమహాగ్నిలోచనా! 57

మ. మెఱుఁగుల్ గ్రమ్ముభవత్కపోలములనె ♦ మ్మిన్ నీదుతాటంకముల్
ధరజాతా, ప్రతిబింబితంబులయిత్వ ♦ ద్వక్త్రాంబుజంబున్ జతు
శ్చరణానంగరథంబుగా మదిఁదలం ♦ చన్ జేయుఁదత్సాధన
స్ఫురణన్ మిత్రశశాంకచక్రవిలస ♦ ద్భాచక్రమందేగునా
పురవైరిన్ గలఁచున్ మనోజుఁడుబల ♦ స్ఫూర్తిన్ మహావీరుఁడై 58

చ. అమృతరసప్రవాహగరి ♦ మాపహృతిప్రవణంబులైననీ
ధుమహితవాక్కులన్ బలుకఁ ♦ దొయ్యలికర్ణపుటంబులన్ గడున్
దమకమెసంగఁ ద్రావుచుము ♦ దంబునశీర్షమునూఁపఁగుండల
భ్రమణరవంబుపొల్చెనినుఁ ♦ బ్రస్తుతిసేయుచునున్న దోయనన్

చ. జననీ! హైమవతీ! భవవల్లలితనా • సావంశమసన్మచ్ఛుభం
బును జేకూర్చుత సద్దిలోమణిచయం • బుక్ దాల్చుచైటన్ శశిన్
జనునిశ్వాసముచేజనించు మణులక్ • దాల్చున్ గదాయుద్దియ
మ్మణు లేనీముఖరామణీయకముఁబెం • పక్ జాలుఁ గాత్యాయనీ!

ఉ. నైజముచేత రక్తిమఁద • నర్చిన నీయధరోష్ఠ కాంతికే
యోజను బోలిక్ నడువ • నోపుదు విద్రుమవల్లి సత్ఫల
భ్రాజితమౌను గాతన్నిఁక • బార్వతి! నీయధరోష్ఠ బింబమై
రాజిలు బింబమే గతిఁద • రంబగు దానికి లేశ మాత్రముక్ 61

ఉ నీముఖ చంద్రచంద్రికల • నెమ్మిఁ జకోరచయంబుఁ గ్రోలుచెం
తేమధురంబులై యవిర • హింపఁగ నోరరుచిక్ గనన్ లస
త్ప్రేమసుధా ప్రవాహములు • జుత్తెడు పుల్లని కట్టటంచునో
హైమవతీ! నిశాతతుల • నప్పువెన్నెల పిండుగాయఁగన్ 62

చ. స్ఫటికశిలానిభంబయిన • భారతి దేహముఁ బద్మరాగవి
స్ఫుటరుచు లొల్కఁ జేయుచు వి • భుండగు నీశు కథాళి నెప్డుని
ష్కుటముగ నుచ్చరించుచును • గోమలశోణజపాసుమాభమై
పలువగునీదు జిహ్వ కడు • భాసురమై తనరారు శాంకరీ! 63

మ. కలనన్ దైత్యులఁ గెల్చివచ్చి నిను మ్రొ • క్కక్ భర్మవర్మంబులన్
లలితోష్ణీషములన్ ద్యజించి మురభి • న్నాగారిషాణ్మాతురుల్
లల్కి జండీశపురత్రయారి వరని • ర్మాల్యాళిగ్రై కోకవ
ల్పులు నిండారెడు తావకీనముఖ తాం • బూలంబుఁ గైకొండ్రుగా.

శా. వాణీ కామిని చంద్రశేఖరకథా • పాళిక్ నుతింపన్ లలిక్
వీణాగానముసేయ మిక్కుటముగా • నీవున్ శిరఃకంపమున్
సానందంబుగఁ జేసి మెంతయుఁ బ్రశం • సావాక్యముల్ పల్కఁగా
శ్రీ! నీమాధురిఁ జిప్పవోయెడి విపం • చీతంత్రులక్ మూయుదాన్

మ. గిరిజా! నీజనకుండు మంచుమలకెం ♦ గేలన్ బ్రియంబారదే
నిరహిన్ బుణ్కుచునుండు శంకరుఁడుదే ♦ నిన్ మోవియాశంగస
త్వరుఁడై కైకొనుఁదావకాస్యముకరో ♦ ద్యద్వ్యంతమైయెద్దిసుం
దరతన్ బోల్చెదుఁబట్టినీచుబుకమున్ ♦ వర్ణింపఁగానేర్తునే 66

ఉ. లీల్ఁబురారినిన్ గవుఁగిఁ ♦ లింపఁగ గగ్గురుదాల్చు నీదుగ్రీ
వాలలితంపు సీమముఖ ♦ పంకజ కాండముగాఁదనర్చుజం
బాలముగాఁ గవకుమున ♦ వ్రాసినకస్తురియా, మృణాళిగాఁ
జాలనె సంగుహారలత, ♦ సత్కవిపూజితపాదపంకజా! 67

శా. దేవీ! గానధురీణ! హైమవతి! త్వ ♦ ద్గ్రీవాచ్ఛరేఖాత్రయం
బానైవాహికకాలబద్ధగుణసం ♦ ఖ్యాస్మారణంబై స్వర
శ్రీవిభ్రాజితరాగ ంచయగృహ ♦ శ్రీమించు గ్రామత్రయం
బైవర్ధిష్ణు రమావిలాససదనం ♦ బై పొల్చునత్యంతమున్ 68

మ. హరుచేమున్ దలత్రెంపఁ బడ్డయజుఁడా ♦ ర్యా వల్లభోద్యన్నఖ
స్ఫురణన్ భీతిలితావకా భయకరం ♦ బున్ బొందనల్మోములన్
గిరిజా! కోమలపద్మకాండ నిభమా ♦ నీబాహు సంఘాతసుం
దరతన్ ద్రాఁబొగడందొడంగె నిజమా ♦ ద్యద్వాగ్విలాసంబుతోన్

ఉ. హైమవతీ! నఖాళ్యరుణి ♦ మాంచిత తావకహస్తముల్ నవ
శ్రీమహనీయపద్మముల ♦ చెల్వుహసింపఁ దదీయకాంతినే
నేమెయిఁ బోల్పనేర్తునల ♦ యిందిరయుద్గల లత్తుకన్ మహా
ద్దామరుచిన్ జెలంగుజిగి ♦ తమ్ములుపోలిక కెక్కునోసుమా!

చ. సెరిమఁగు మారదంతి ముఖ ♦ పీత భవస్తన యుగ్మమెప్డుమా
యురుతరదుఃఖ జాలము న ♦ హోగ్రముగా హరియించుఁగాతనీ
గురుకుచయుగ్మమున్ దడవి ♦ కుంజరవక్త్రుఁడు స్వీయకుంభముల్
హరణమొనర్చునే మొతన ♦ యుంబయటంచు భయంబుచేతన
త్వరముగ స్వీయకుంభములు ♦ దాఁదడవున్ గడు నవ్వుపుట్టఁగన్

మ. తమినీ చన్నులపాలు ద్రావుగజవ ♦ క్త్ర క్రౌంచభేదుల్ వధూ
సమితిన్ గోరక బాలురైసతము మిం ♦ చన్ గారణంబొక్కఁడా
నమృతస్థానములై మణిస్థగిత స ♦ మ్యక్కుంభముల్ గా భవ
ద్రమణీయస్తనయుగ్మమొప్పుటయుమా ♦ తా! పర్వతేంద్రాత్మజా 72

చ. భవదధరారుణస్ఫురణ ♦ భాసిలి కుంజరదైత్యకుంభసం
భవవిలసన్మణీస్థగిత ♦ మౌక్తికహారము నీకుచద్వయిన్
దవిలిపురారి విక్రమయు ♦ తంబగుకీర్తి విధాననొప్పెహై
మవతి, మదంబ! సత్కవిస ♦ మాజసమర్చితపాదపంకజా!

ఉ. నీచనుబాలు మానసవి ♦ నిర్మలదుగ్ధనిధి ప్రభూత వా
చాచతురత్వశోభగ భృం ♦ శంబుగ నెంచె దనట్లుకానిచో
నీచనుబాలు ద్రావికమ ♦ నీయకవిత్వవిలాసభాసియై
యీచతురబ్ధివేష్టితమ ♦ హిన్యశమొందునె శంకరుండుమా!

మ. హరకోపాగ్నిశిఖాకలాప వృతుఁడై ♦ యజ్ఞాస్త్రుఁడున్ నీదుసుం
దరనాభీసరసిన్ మునింగెనయినన్ ♦ దద్దేహమందుండిచె
చ్చెరనావిర్భవమొందె ధూమమగజా! ♦ చెన్నారుదానిన్ భవ
ద్వరరోమావళిగాఁగ లోకముదలం ♦ పన్ జొచ్చెఁగాత్యాయనీ!

మ. యమునా సూక్ష్మతరంగతుల్యమయినీ ♦ యంచత్కృశంబైనమ
ధ్యమునందొప్పెడి యారుచూపఱుకును ♦ ద్యత్పీనవక్షోజకుం
భము లొండొంటిని రాయనాకసముత ♦ న్మధ్యమునందుండలే
క పదిన్ భీతిలి యిట్లునాభిగుహకే ♦ గన్ జొచ్చెనాఁదోచెడిన్

ఉ. ఆపగలోనఁబొల్చుసుడి ♦ యై కఠినస్తనమంజరీయుగ
ప్రాపిత రోమవల్లికకుఁ ♦ బాదయిమన్మథదివ్యకాంతిసం
దీపిత వహ్నికిక్కయిర ♦ తిప్రమదారమణీయగేహమై
శ్రీపురవైరినేత్రయుగ ♦ సిద్ధిద కందరమై హిమాగజా
తా! పొలుపారు తావకస ♦ మంచితనాభి విలాసలీలలన్ 77